# పేపర్–2

సమయం: 2.45 గంటలు గరిష్ఠ మార్కులు: 40

---

## విభాగం – I 4×4 = 16

1. కింది పేరాగ్రాఫ్‌ను చదవండి

''మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత యుద్ధ నష్టాల చెల్లింపులు వంటి వాటి భారం వల్ల జర్మనీ ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో పడింది. దీంతో జర్మనీ ప్రభుత్వం పెద్ద ఎత్తున కరెన్సీ నోట్లు ముద్రించసాగింది. ఫలితంగా ద్రవ్యోల్బణం పెరిగింది. బ్రెడ్డు కొనడానికి బస్తాలతో డబ్బులు తీసుకెళ్లాల్సి వచ్చేదని చెబుతారు.''

దీని ఆధారంగా జర్మనీ ఆర్థిక సంక్షోభ పరిస్థితి తెలుపుతూ, అవి జర్మనీలో నాజీజం ప్రాబల్యం పెంచడానికి ఎలా కారణమయ్యాయో వ్యాఖ్యానిం చండి?

(లేదా)

కింది పేరాగ్రాఫ్ చదివి వ్యాఖ్యానించండి.

''విద్య, ఆరోగ్యం, సాంస్కృతిక అనుసంధానం, వారసత్వ రక్షణ వంటి రంగాల్లో ఐక్యరాజ్య సమితి చెప్పుకోదగిన కృషి చేస్తుండగా, యుద్ధాలను నివారించడంలో అది అంతగా విజయవంతం కాలేకపోయింది. ప్రపంచ ఆధిపత్యానికి అగ్రరాజ్యాల మధ్య పోటీలో అది బందీగా మారింది.''

2. తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో వివిధ వర్గాల ప్రజలు భాగస్వాములైన విధానాలను వివరించండి?

(లేదా)

భారత రాజకీయాల్లో ప్రాంతీయ పార్టీలు బలోపేతం అవ్వడానికి దారితీసిన కారణాలేమిటి? రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీల ఉనికిని నీవెలా అర్థం చేసుకుంటున్నావు?

3. రెండు ప్రపంచ యుద్ధాల పరిణామాలు ప్రపంచ సామాజిక, ఆర్థిక వ్యవస్థలపై ఏ విధంగా ప్రభావం చూపాయో వివరించండి?

(లేదా)

ఏకీకృత, సమాఖ్య వ్యవస్థల మధ్య భేదాలను తెలపం డి. భారత సమాఖ్య వ్యవస్థ ముఖ్య లక్షణాలను పేర్కొనండి?

4. మీకిచ్చిన ప్రపంచ పటంలో కింది ప్రదేశాలను గుర్తించండి?

ఎ) పోలండ్ బి) పారిస్ సి) ఈజిప్ట్ డి) జపాన్

(లేదా)

ఎ) ఇటలీ బి) యూఎస్ఏ సి) పాకిస్తాన్ డి) మధ్యధరా సముద్రం

## విభాగం – II 6×2 = 12

5. ''అమెరికా–వియత్నాం యుద్ధంలో వియత్నామీయులే కాకుండా అమెరికన్లు కూడా నష్టపోయారు.'' దీనిపై మీ అభిప్రాయాలను సమర్థించుకోండి?

6. ''పంచశీల సూత్రాలు భారత విదేశాంగ విధానానికి ఆదర్శంగా నిలిచాయి'' ఎలా?

7. ఈ గ్రాఫ్‌ను పరిశీలించి కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.




ఎ) పై గ్రాఫ్ దేనిగురించి తెలుపుతుంది?

బి) 19వ శతాబ్దం కంటే 20వ శతాబ్దంలో యుద్ధ మరణాలు ఎక్కువగా ఉండటానికి ప్రధాన కారణాలేమై ఉంటాయి?

8. భారత రాజ్యాంగానికి 42వ సవరణ తీసుకువచ్చిన మార్పులను తెలపండి?

9. సంకీర్ణ ప్రభుత్వాలు అంటే ఏమిటి? సంకీర్ణ ప్రభుత్వాలు జాతీయ ఆకాంక్షలను నెరవేరుస్తాయా? మీ అభిప్రాయాన్ని సమర్థించుకోండి?

10. మీకు ఇచ్చిన ఇండియా రాజకీయ పటంలో కింది వాటిని గుర్తించండి.

ఎ) సైలెంట్ వ్యాలీ ఉద్యమం జరిగిన ప్రాంతం

బి) సారా వ్యతిరేక మహిళల ఉద్యమం జరిగిన ప్రాంతం

## విభాగం – III                7×1 = 7

11. పెద్దమనుషుల ఒప్పందం అంటే ఏమిటి?

12.



పై చిత్రంలో సామాజిక, ఆర్థిక అంశాలను ప్రతిబింబించే నినాదాలు ఏవి?

13. పై చిత్రంలో ఉన్న ఏ నినాదానికి నీవు అధిక ప్రాధాన్యం ఇస్తావు? ఎందుకు?

14. భారతదేశంలో జాతీయ అత్యవసర పరిస్థితి విధించిన కాలంలోని పరిస్థితులను క్లుప్తంగా తెలపండి?

15. క్విట్ ఇండియా ఉద్యమం గురించి క్లుప్తంగా పేర్కొనండి?

16.



పై నైజీరియా పటాన్ని పరిశీలించి క్లుప్తంగా వ్యాఖ్యానించండి.

17. ఎ) నైరుతి భాగంలోని ప్రజలను మిగిలిన నైజీరియా ప్రజలతో విడదీస్తున్న నది ఏది?

బి) పై నైజీరియా ప్రజల్లో సంప్రదాయ భావాలతో కూడిన వారు ఎవరు?

## విభాగం – IV

10 × ½ = 5

18. కింది వారిలో హిట్లర్, ముస్సోలినీలతో పోల్చదగినవారు ఎవరు? ( )

ఎ) లెనిన్ బి) మావో సి) ఫ్రాంకో డి) రూజ్‌వెల్ట్

19. 'గెస్టోపో' అంటే అర్థం ఏమిటి? ( )

ఎ) రక్షణ దళం బి) రహస్యపోలీస్ దళం

సి) యూదు బానిసల శిక్షాగృహాలు డి) యూదులను శిక్షించే చట్టాలు

20. ఆడపిల్లల పాదాలు పూర్తిగా పెరగకుండా నిరోధించే క్రూరమైన సంప్రదాయం ఏ దేశంలో ఉండేది? ( )

ఎ) జర్మనీ బి) చైనా సి) వియత్నాం డి) ఇండియా

21. రాచరిక కుటుంబాల బిరుదులను భారత ప్రభుత్వం ఎప్పుడు రద్దు చేసింది? ( )

ఎ) 1970 బి) 1971 సి) 1972 డి) 1974

22. ''గత రాజకీయ, సామాజిక నిర్మాణాన్ని తిరస్కరించి ముందుకు కదులుతూ తనకు తాను కొత్త వస్త్రాలను రూపొందించుకుంటున్న దేశానికి రాజ్యాంగ సభ ప్రాతినిధ్యం వహిస్తుంది'' అని పేర్కొన్నవారు ఎవరు? ( )

ఎ) మహాత్మాగాంధీ బి) బీఆర్ అంబేద్కర్ సి) నెహ్రూ డి) బాబూ రాజేంద్రప్రసాద్

23. హిందీ భాష వ్యతిరేక ఉద్యమం ఎక్కడ జరిగింది? ( )

ఎ) హర్యానా బి) తమిళనాడు సి) అసోం డి) పశ్చిమబెంగాల్

24. మొదటి కాంగ్రెసేతర ప్రధానమంత్రి ఎవరు? ( )

ఎ) పీవీ నరసింహారావు బి) లాల్‌బహదూర్ శాస్త్రి సి) వీపీ సింగ్ డి) మొరార్జీ దేశాయ్

25. ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయం ఉన్న నగరం? ( )

ఎ) వాషింగ్టన్ బి) పారిస్ సి) రోమ్ డి) న్యూయార్క్

26. గ్రీన్‌పీస్ అని దేని పేరు? ( )

ఎ) పడవ పేరు బి) సముద్రం పేరు సి) కార్యాలయం పేరు డి) ఉద్యానవనం పేరు

27. 1966 నవంబర్ 1న తెలంగాణ విద్రోహదినాన్ని మొదట ఏ పట్టణంలో పాటించారు? ( )

ఎ) సిద్దిపేట బి) వికారాబాద్ సి) కరీంనగర్ డి) వరంగల్

**సమాధానాలు:** 18) సి 19) బి 20) బి 21) బి 22) సి

23) బి 24) డి 25) డి 26) ఎ 27) డి